క్లుప్తంగా

ఉత్సవ విగ్రహాల బహూకరణ



కోనేరుసెంటర్: మండల పరిధిలోని పెదకరగ్రహారంలో వేం చేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి సోమవారం గూడూరు మండలం ముక్కొల్లు గ్రామ సర్పంచ్ సమ్మెట జయవర్ధనే కుటుంబ సభ్యులు ఉత్సవ విగ్రహాలను బహూకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రమేష్(రాము) పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. గూడూరు మండల పరిషత్ అధ్యక్షుడు సంగా మధుసూదన రావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పర్ణం పెదబాబు, స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, ఎంపీటీసీ యరప తనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల హెచ్ఎం, పీడీలకు సన్మానం

తలగడదీవి(నాగాయలంక): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్స్‌లో కృష్ణా జిల్లా 84వ వార్షిక సెకండరీ స్కూల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అవనిగడ్డ సబ్‌జోన్ బాలుర ఆటల పోటీలు విజయవంతంగా జరిపిన వ్యాయామ ఉపాధ్యాయ వర్గాలను పలువురు అభినందించారు. కాపు మండల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భోగాది సోమశేఖర్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వర్రే రాంబాబు హెచ్ఎం బండ్రెడ్డి శివరామప్రసాద్, పీడీ సీహెచ్ సుబ్బారావులను ఘనంగా సన్మానించారు. ఎంఈఓ టీవీఎస్ రామదాసు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యతోనే మనిషి ఉన్నతి సాధించగలడు

కృత్తివెన్ను: మనిషి జీవన గమనంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలంటే అన్నింటి కంటే ప్రధాన మార్గం విద్య మాత్రమేనని సేవా భారతి జోనల్ కార్యదర్శి శుభశేఖర్ అన్నారు. మండలంలోని గాంధీనగరంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సేవాభారతి సంస్థ ద్వారా 14 గ్రామాల్లో విద్యార్థులకు సాయంత్ర వేళల్లో ఉచితంగా ట్యూషన్స్ నిర్వహిస్తున్నామన్నారు. బీజేపీ నాయకులు దాసరి వెంకటశ్రీనివాస్, పాశం శ్రీనివాసరావు, అభ్యాసక్ జన్యావుల ధనలక్ష్మి, స్థానికులు సుబ్బయ్య, వెంకటరవి పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న స్థానికులు

మచిలీపట్నంటౌన్: నగరంలోని రెండో డివిజన్ మాచవరంలో నివాసాల మధ్య ఓ ప్రైవేటు కంపెనీ సెల్ టవర్ నిర్మాణ ఏర్పాట్లను సోమవారం ఆ ప్రాంత వాసులు అడ్డుకున్నారు. స్థానికులతో పాటు పలు పార్టీల నాయకులు అక్కడికి చేరుకుని టవర్ నిర్మాణాన్ని నిలుపు చేయాలని నిర్మాణ ప్రతినిధులకు సూచించారు. దీంతో వారు వెనుదిరిగారు.

ఎస్వీ హైస్కూల్ విద్యార్థినులకు కలెక్టర్, ఎస్పీ ప్రశంస

మచిలీపట్నంటౌన్: గణతంత్ర వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చాటిన స్థానిక జవ్వారుపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థినులను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధరరావు ప్రశంసించారు. వారికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విద్యార్థినులతో పాటు నృత్యాన్ని నేర్పిన ఉపాధ్యాయినులు నాగలక్ష్మి, మహాలక్ష్మి, వసంతలక్ష్మిలను అభినందించారు.

జోయాలుక్కాస్ ఎగ్జిబిషన్ కం సేల్‌కు అపూర్వ ఆదరణ




మచిలీపట్నంటౌన్: నగరంలోని రెవెన్యూ కల్యాణ మండపంలో గత మూడు రోజులుగా నిర్వహించిన జోయాలుక్కాస్ ఎగ్జిబిషన్ కం సేల్‌కు నగర ప్రజల నుంచి అనుహ్య స్పందన లభించింది. ఈ నెల 25వ తేదీ నుంచి 27వ తేదీ సోమవారం వరకు ఎగ్జిబిషన్ కం సేల్‌ను నిర్వహించారు. పాత బంగారం మార్పిడికి ఆదరణ లభించింది. మూడు రోజుల పాటు జరిగిన ఎగ్జిబిషన్ కం సేల్ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి నీలిమ ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు అనగాని మురళీకృష్ణ, టీడీపీ మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు. జోయాలుక్కాస్ విజయవాడ ఇన్‌చార్జి దేవదాస్ పర్యవేక్షించారు.

నేడు పెడనలో జాబ్‌మేళా

పెడన: పట్టణంలోని శ్రీబొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్‌వీఎస్ రామారావు సోమవారం తెలిపారు. జాబ్‌మేళాకు హనుమాన్ జంక్షన్‌లోని మోహన్ స్పిన్నింగ్ మిల్స్, వైఎస్‌కే ఇన్ఫోటెక్ విజయవాడ, వీఎస్ఆర్ జ్యూయలరీ మచిలీపట్నం కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. పదో తరగతి, ఐటీఐ ఫిట్టర్, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి 18 నుంచి 35 ఏళ్ల వయసు కలిగిన వారు అర్హులన్నారు. 94404 44083 నంబరులో సంప్రదించాలని సూచించారు.



తాళాలకే పరిమితమైన పర్యావరణ విజ్ఞాన కేంద్ర భవనం



కేంద్రం లోపల తాబేళ్లు, డాల్ఫిన్ల సంతానోత్పత్తి నమూనాలు

పర్యావరణ విజ్ఞానానికి తాళ బంధం

కృష్ణా వన్యప్రాణి అభయారణ్యంలో సంచరించే అనేక జీవరాశుల నమూనా చిత్రాలతో ఏర్పాటు చేసిన పర్యావరణ విజ్ఞాన కేంద్రం తాళాలకే పరిమితమైంది. హంసలదీవి సాగరతీరంలో అటవీశాఖ అధికారులు నాలుగేళ్ల క్రితం సుందరీకరణ పనులు నిర్వహించారు. బీచ్ వద్ద ఉన్న భవనాన్ని ఆధునీకరించేందుకు సుమారు రూ.25 లక్షలకు పైగా వెచ్చించారు. భవనం కింద భాగంలో సుమారు రూ.10 లక్షలకు పైగా నిధులతో పర్యావరణ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కృష్ణా వన్యప్రాణి అభయారణ్యంలో ఉండే అనేక జీవరాశులు నమూనా చిత్రాలతో పాటు పలు రకాల పెయింటింగ్స్ కూడా భవనం లోపల ఉంచారు. మడ అడవి సెట్టింగ్, తాబేళ్ల సంతానోత్పత్తి ప్రక్రియ, అరుదైన పక్షులు, పునుగు పిల్లులు, 1977 నాటి దివిసీమ ఉప్పెన చిత్రాలు, సముద్రంలో డాల్ఫిన్ల విన్యాసాల నమూనాలను కేంద్రం లోపల చూడచక్కగా పొందుపర్చారు. పై అంతస్తుల్లో ప్రత్యేక గదులను సిద్ధం చేసి కాటేజీలు ఏర్పాటు చేశారు. అయితే ఈ విజ్ఞాన కేంద్రానికి అటవీ అధికారులు నిత్యం తాళాలు వేసే ఉంచడంతో అది నిరుపయోగంగా మారింది. పై అంతస్తులో ఏర్పాటు చేసిన కాటేజీలను వీఐపీలు వచ్చినప్పుడు వారి సౌలభ్యం కోసం వినియోగిస్తున్నారు. భవనం పైభాగంలో ఏర్పాటు చేసిన డాల్ఫిన్ ఆర్చ్ కూడా ఈదురుగాలుల ధాటికి కుప్పకూలి కళావిహీనంగా మారింది.

–కోడూరు



దివిసీమ ఉప్పెన నాటి సమాచారం



వివిధ రకాల విజ్ఞాన విశేషాలు వివరిస్తూ బోర్డులు



విజ్ఞాన కేంద్రంలో పునుగు పిల్లి నమూనా



పక్షి జాతుల నమూనాలు

అవార్డు గ్రహీతలకు అభినందన

మచిలీపట్నంటౌన్/పెడనకృత్తివెన్ను/బంటుమిల్లి: మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా మచిలీపట్నంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను పలువురు అభినందించారు.



కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ ఆశాలత



అంజనీకుమార్, జీజీహెచ్ రేడియోగ్రాఫర్



శ్రీనివాసరెడ్డి, జీజీహెచ్ ప్లంబర్



ఏకాంబేశ్వరరావు, జీజీహెచ్ ఎమ్మార్డై ఇన్‌చార్జి



సాంబశివరావు, మున్సిపల్ డీఈ



శేఖర్, మున్సిపల్ ఏఈ



హరిప్రసాద్, టీపీఓ



అయ్యప్పస్వామి, సీనియర్ అసిస్టెంట్



లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్



సావిత్రి, జూనియర్ అసిస్టెంట్



లతా సౌజన్య, జూనియర్ అసిస్టెంట్



రామ్‌శేఖర్, శానిటరీ మేస్త్రి



ఆనంద్‌బాబు, మెప్మా సీఎంఎం



గోపాలరావు, పెడన మున్సిపల్ కమిషనర్



జయరాం, ఇన్‌చార్జి ఎంపీడీవో



శివకుమార్, పశుసంవర్థక శాఖ ఉద్యోగి



రవి, లైబ్రరీ, అధ్యాపకులు



సుధాకర్, ఎంపీహెచ్ఈవో



శశికుమార్, డెప్యూటీ తహసీల్దార్



శంకర్, ఆర్ఐ



ప్రసాద్, వీఆర్వో



నాగబసవయ్య, టైపిస్ట్

గ్రామాల సౌభాగ్యమే దేశ సౌభాగ్యం

ఘంటసాల/నాగాయలంక: గ్రామాల సౌభాగ్యమే దేశ సౌభాగ్యమని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అన్నారు. ఘంటసాల, నాగాయలంక మండలాల్లో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. యండకుదురు గ్రామంలో సీఎస్ఆర్ నిధులు రూ.15 లక్షలతో చేపడుతున్న 0.5 ఎంఎల్‌డీ మైక్రో ఫిల్టర్‌తో రక్షిత మంచినీటి పథకం విస్తరణ పనులను వారు ప్రారంభించారు. యండకుదురు గ్రామంలో కోతుల సమస్యతో పాటు నిషేధిత జాబితా నుంచి తమ భూములు తొలగించేలా చర్యలు తీసుకోవాలని మహిళలు, రైతులు వారికి వినతి పత్రాలు అందజేశారు. పీఏఫ్‌సీ సీఎస్ఆర్ నిధులు రూ.1.65 కోట్లతో గుల్లల మోదలో చేపట్టబోయే తీరప్రాంత గ్రామాల సమీకృత మత్స్య సంపద సముదాయంగా పెంపొందించుట–ఫిష్ ల్యాండింగ్ సెంటర్ అభివృద్ధి, రూ.12.08 లక్షలతో మోటారు సేకరణ–ముంపునకు గురైన వ్యవసాయ పొలాల కోసం షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కమ్మనమోలులో బీపీఎల్ సీఎస్ఆర్ నిధులు రూ.15లక్షలతో, పర్రచివర శివారు దీనదయాళపురంలో రూ.18.5 లక్షలతో, గుల్లలమోదలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ సీఎస్ఆర్ నిధులు రూ.17 లక్షలతో రక్షిత మంచి నీటి పథకాల ఆధునీకీకరణ పనులకు శంకుస్థాపన చేసారు. కార్యక్రమాల్లో ఎంపీ బాలశౌరి, స్థానిక అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.



యండకుదురులో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌కు సమస్యలు విన్నవిస్తున్న మహిళలు

టీడీపీ మండల అధ్యక్షుడి అక్రమ దందాలపై ఫిర్యాదు

నాగాయలంక మండల టీడీపీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు(చంటి) అక్రమ దందాలు చేస్తున్నారంటూ ఆ పార్టీ ఎస్సీ కార్యకర్త చిక్కాల సురేష్‌బాబు మరికొందరు ఎంపీ, ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా విషయంలో డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్‌గా ఎంతటి వారైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తుంటే ఖాతరు చేయకుండా టీడీపీ నేత మండలంలో పలు రకాల దందాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయనపై క్రమశిక్షణ చర్యలు చేపట్టేలా టీడీపీ అధినేతలకు సూచించాలని కోరారు. దీనిపై సదరు చిక్కాల సురేష్ బాబు గత 20న బందరులో జరిగిన స్పందనలో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించిన విషయం విదితమే.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి

మోపిదేవి: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక విద్యను అందించేందుకు రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు యస్ఆర్ శంకరన్ మెమోరియల్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ జల్లీ విల్సన్ తెలిపారు. మండల కేంద్రం మోపిదేవి ఆశ్రమ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన యస్ఆర్ రిసోర్స్ సెంటర్‌ను సోమవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి విల్సన్ బృందం సందర్శించింది. విల్సన్ మాట్లాడుతూ 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, స్పోకెన్ ఇంగ్లీషు అంశాలలో ఈ సెంటర్లలో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 104 వసతి గృహాల్లో నూతనంగా ప్రభుత్వం యస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెమోరియల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ పుప్పాల చిన సాయిబాబు, సీహెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్, కరవది సుబ్బారావు, బుట్టి రాయప్ప, సంగుల పేరయ్య, గూడెంశెట్టి వెంకటేశ్వర్లు, జెబీ శ్రీధర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ దివ్య, వార్డెన్లు లంకేశ్వరరావు, సురేష్, నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రిసోర్స్ సెంటర్‌లో స్క్రీన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, విల్సన్ తదితరులు

కలంకారీపై పీహెచ్‌డీ చేసిన లీలావతికి కలెక్టర్ ప్రశంస



చిలకలపూడి(మచిలీపట్నం): కలంకారీలో పీహెచ్‌డీ చేసిన విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతిని కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ ప్రశంసించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన్ను లీలావతి మర్యాదపూర్వకంగా కలిశారు. కృష్ణాజిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన కలంకారీపై డాక్టరేట్ చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఐదేళ్ల పాటు కృషి చేసిన ఫలితంగా కలంకారీలో పీహెచ్‌డీ వచ్చిందన్నారు. సొంత జిల్లాలో కలంకారీపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకోవటం హర్షదాయకమన్నారు. ఏపీలో కృష్ణాజిల్లా కలంకారీ పరిశ్రమ దేశ విదేశాల్లో పేరు ప్రఖ్యాతులు గాంచిందన్నారు. అటువంటి కలంకారీపై డాక్టరేట్ చేయటం అభినందించదగ్గ విషయమన్నారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, రిటైర్డ్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ విక్టర్‌పాల్ తదితరులు ఉన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఆదాయం, ఆరోగ్యం

ఘంటసాల: పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆదాయం, ఆరోగ్యం సమకూరుతాయని కేవీకే సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి అన్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళా రైతులకు పెరటి కోళ్ల పెంపకంపై ఆరు రోజుల నైపుణ్యత శిక్షణా కార్యక్రమాన్ని సర్పంచ్ బి.వెంకటేశ్వరమ్మ సోమవారం ప్రారంభించారు. మండల పశు వైద్యాధికారి మనోజ్ కుమార్, శాస్త్రవేత్తలు యశ్వంత్ కుమార్, పద్మావతి, లహరి, బి.నవీన్, మంజువాణి, రేవతి, వెంకట లక్ష్మి, జి.కృష్ణవేణి ఉన్నారు.

క్రీడాకారులకు మెడల్స్ అందజేత

పెడన: పట్టణంలోని భట్ల జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ, త్రోబాల్ క్రీడల్లో విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచి సెంట్రల్ జోన్‌కు ఎంపికవ్వడంతో వారికి సోమవారం పాఠశాలలో మెడల్స్‌ను అందజేసి అభినందించారు. హెచ్ఎం అద్దంకి అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. ఇటీవల కృత్తివెన్ను మండలం సంగమూడి జెడ్పీహెచ్ఎస్‌లో సబ్‌జోన్ ఆటల పోటీలు నిర్వహించారన్నారు. ఆ పోటీల్లో కబడ్డీలో విన్నర్స్‌గా, త్రో బాల్‌లో రన్నర్స్‌గా నిలిచారన్నారు. వీరంతా ఘంటసాల మండలం గోగినేనిపాలెం జెడ్పీహెచ్ఎస్‌లో జరిగే సెంట్రల్ జోన్‌కు ఎంపికయ్యారని తెలిపారు. పూర్వ విద్యార్థి, ఇంటర్మీడియట్ విద్య విశ్రాంత అధికారి మట్టా రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ.. విద్యార్థులు సెంట్రల్ జోన్‌లో కూడా గెలుపొంది పాఠశాలకు పేరు ప్రఖ్యాతాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు రూ.15 వేలను విరాళంగా పాఠశాల హెచ్ఎంకు అందజేశారు. విద్యార్థులకు సబ్ జోన్‌లో గెలుపొందినందుకు మెడల్స్‌ను ఇచ్చి అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో హెచ్ఎం అశోక్‌కుమార్, రాధాకృష్ణమూర్తి తదితరులు

వక్కలగడ్డలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

చల్లపల్లి(అవనిగడ్డ): చల్లపల్లి మండల పరిధిలోని వక్కలగడ్డ అంబేడ్కర్ నగర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి ఉప్పులేటి దేవీప్రసాద్, ఏపీ న్యాయశాఖ జాయింట్ సెక్రటరీ వెలగపల్లి వెంకటేశ్వరరావు, ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. దేవీప్రసాద్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయాలు యువతకు ఆదర్శనీయం కావాలన్నారు. ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిటైర్డ్ ఈవోపీఆర్డీ దాసి సీతారామరాజు అంబేడ్కర్ విగ్రహానికి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లూరి ఉమ, ఏబీఎస్ పార్టీ అధ్యక్షుడు పంతగాని రమేష్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్, పలు సంఘాల నేతలు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి దేవీప్రసాద్, నాయకులు

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

శ్రీకాకుళం(ఘంటసాల): దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రీడా, విద్యా విషయాల్లో రాణించాలని తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు అన్నారు. ఘంటసాల మండలం శ్రీకాకుళం జెడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్ రూ.10 వేల ఆర్థిక సహకారంతో సమకూర్చిన 20 జతల క్రీడా దుస్తులను సోమవారం సర్పంచులు రవి ప్రసాద్, ప్రసాద్ బాబు, హెచ్ఎం అమ్మిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి సోమవారం పంపిణీ చేశారు. దాత రవి ప్రసాద్‌కు హెచ్ఎం భువనేశ్వరి, పీడీ బడే వెంకటేశ్వరరావుతో కలిసి విద్యా కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు శీలం శ్రీను, ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ కోడి కోటేశ్వరమ్మ, పులగం రాజేంద్ర, పవన్, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో సర్పంచులు రవి ప్రసాద్, ప్రసాద్ బాబు, హెచ్ఎంలు

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేత

నాగాయితిప్ప(మోపిదేవి): విద్యార్థి దశలోనే అందుకోవాల్సిన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, పాఠశాల పూర్వ విద్యార్థి నీలకంఠం అంకినీడు అన్నారు. మండల పరిధిలోని నాగాయితిప్ప ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సరైన మార్గాన్ని ఉపాధ్యాయులు సూచించాలని కోరారు. అనంతరం 1 నుంచి 8వ తరగతుల్లో అత్యధిక మార్కులు, ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు నగదు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. ఒక రోజు మాత్రమే ఈ పాఠశాలలో చదువుకుని సాఫ్ట్‌వేర్ రంగంలో రాణిస్తున్న అంకినీడు సొంత గ్రామం, పాఠశాలకు తన వంతుగా సాయం చేయాలని ఐదేళ్లుగా ప్రోత్సాహక నగదు అందిస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల హెచ్ఎం మాధవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సనకా వెంకట రాజేష్‌బాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జన్ను శ్రీనివాసరావు, దిడ్ల నారాయణరావు, తాతా శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఘంటసాల: మాదిగ పోరాట సమితి వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం జాతికే గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఘంటసాల పెద్దగూడెంలోని జై జీవన్ యూత్ ఆధ్వర్యంలో కృష్ణ మాదిగ చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ముందుగా మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జైజీవన్ యూత్ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

వేరుశనగ పంట పరిశీలన

కృత్తివెన్ను: మండలంలోని పడతడిక పంచాయతీలో సాగవుతున్న వేరుశనగ పంటను ఏవో జెన్నీ సోమవారం పరిశీలించారు. పంటలో కాండంకుళ్లు, వేరుకుళ్లు తెగుళ్లను గమనించారు. వీటి నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (బ్లిటాక్స్) లీటరు నీటిలో 3 గ్రాములు కలిపి నేలంతా తడిచేలా పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో అజయ్, రైతులు పాల్గొన్నారు.